టుందని చెప్పారు.

2016 ఫిబ్రవరి 6&7 తేదీలు: ప్రకాశం జిల్లా చీరాలలో హేతువాద, మానవవాదుల శిక్షణా తరగతులలో మానవ వికాస వేదిక నుంచి బి. సాంబశివరావుగారు మాట్లాడుతూ భౌతికవాదం గూర్చి వివరించి బౌద్ధంలోని భౌతికవాదం ప్రజలకు నూతన మార్గాన్ని చూపిన వైనాన్ని వివరించారు. శిక్షణ తరగతులకు రూపకర్త బాబుగోగినేని చేసిన కృషిని అందరూ ప్రశంసించారు.

2016 ఏప్రిల్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ లోని అవతారమూర్తులని చెప్పుకుంటున్న మూర్ఖుల వల్ల కలిగే అనర్థాలను నిరోధించుటకు, మూఢనమ్మకాల నిరోధక చట్టం సాధనలో సహకరించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి K.E కృష్ణమూర్తి గారికి మానవ వికాస వేదిక సభ్యులు మరియు హేతువాద సంఘ అధ్యక్షులు నార్ల వెంకటసుబ్బయ్య గార్లు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

2016 ఆగష్టు 24 తేదీ: మానవ వికాస వేదిక విశాఖ జిల్లా సభ్యులు విశాఖపట్నంలో డా॥ విజయరాజ్ (మా.వి.వే విశాఖ జిల్లా గౌ॥ అధ్యక్షులు) కుమార్తె వివాహం ఆనందోత్సవాన్ని యం.యస్.యన్. మూర్తి గారు ఒక క్రొత్త తరహాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. సాంబశివరావు మాట్లాడుతూ నేటితరంలో కుల, మతాల ప్రసక్తి లేకుండా పెళ్ళిళ్ళు యువత ప్రోత్సహించాలని సూచించారు. వైజాగ్ ఉమామహేశ్వరరావుగారు మ్యాజిక్ తో అతిథులను ఆనందపరచారు.

2016 ఆగష్టు 28 సాయంత్రం ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో మా.వి.వే విశాఖ జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసాం. అందులో బి. సాంబశివరావుగారు పాల్గొని మా.వి.వే ఆశయ సాధనకు చేయవలసిన కార్యక్రమాల గూర్చి వివరించారు. విశాఖలో "కలుసుకుందాం తెలుసుకుందాం" కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు.

2016 సెప్టెంబరు 6 తేదీ:: విశాఖలో మా.వి.వే జిల్లా మొట్టమొదటిసారిగా "కలుసుకుందాం-తెలుసుకుందాం" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. సుమారు 18 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రతి నెల మూడవ ఆదివారం ఈ కార్యక్రమాన్ని తప్పక ఏర్పాటు చేయాలని తీర్మానించారు

2016 అక్టోబరు 16 తేదీ: విశాఖపట్నంలో మా.వి.వే విశాఖ జిల్లా సభ్యులతో "కలుసుకుందాం-తెలుసుకుందాం" ఏర్పాటు చేసి, "కుల నిర్మూలన" అనే అంశంపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమానికి స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్, ప్రముఖ రచయితల వేదిక కార్యదర్శి కాల్లా బత్తుల సత్యం గారు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ హేతువాద, మానవవాద, నాస్తికవాదులంతా ఏకతాటిపై పయనిస్తే సాధించలేనిదంటూ ఉండదని సూచించారు. అనంతరం "స్వేచ్ఛాలోచన